# ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 29 | మే | 2025 | పేజీలు: 4




## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

మాజీ సభాపతి తాజా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

2

### రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు

# జూన్ 2న మంజూరీ పత్రాలు

మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి అందజేత

లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ

కలెక్టర్లతో వీ.సీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి

2



### రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు కోసం

# అధికారులతో సమీక్ష సమావేశం




**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి)
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు జిల్లాస్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏపీఎంఎస్, ఏ పీ ఓ ఎస్, లతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ నీటి సంరక్షణ పనుల అంశాలపై సమీక్షించడం జరిగింది. రాజీవ్ వికాసం లో 50,000 అదేవిధంగా ఒక లక్ష రుణాలు ఎంపిక రేపటి లోపు పూర్తిచేయాలని మరియు నీటి సంరక్షణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించడం జరిగింది.



## జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

**నిజాంసాగర్ మే 28 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ మండలంలోని జాతీయ రహదారి 161లో ఆగి ఉన్న డీసీఎంను మరో డీసీఎం వెనుక నుండి ఢీకొంది. పిట్లం వైపు నుంచి జహీరాబాద్ వెళుతున్న ఓ డీసీఎం ఒక్కసారిగా టైర్లు పగిలిపోవడంతో బుధవారం తెల్లవారుజామున రహదారిపై నిలిచిపోయింది. అదే రహదారిలో వేగంగా వస్తున్న మరో డీసీఎం అదుపుతప్పి దాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మరియు హెల్పర్ స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని డీసీఎంలను జాతీయ రహదారిపై నుండి తొలగించారు.



## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**మాజీ సభాపతి తాజా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

బాన్సువాడ, టౌన్ ప్రజా జ్యోతి మే 28 బాన్సువాడ రూరల్ మండలం కోనాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. తదుపరి గ్రామంలో అంబేద్కర్ యొక్క ఆశయ సాధనాలను వారి కృషి ఫలితాలను దేశానికి చేసిన త్యాగ ఫలితాలను గుర్తు చేశారు. అదేవిధంగా కోనాపూర్ గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి సహకారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని అందరికీ విడుదలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా దళారులను నమ్మి ఎవరు ఎవరికి తో మోసపోకూడదని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే మండల కార్యాలయంలో లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల సమాచారాన్ని తెలుసుకోవాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మోడల్ ఇందిరమ్మ ఇల్లును ప్రతి మండల కేంద్రంలో కట్టించడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం యథావిధిగా కట్టుకోవాల్సిందిగా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు,నాయకులు,గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికార ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నందీశ్వరుని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట

రామారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామం ఎక్స్ రోడ్ వద్ద నందేశ్వరుని నూతన విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. యొక్క నంది విగ్రహానికి బుధవారం ప్రతిష్టాపన చేయడం జరిగింది. గొల్లపల్లి వీడీసీ కమిటీ ఆధ్వర్యంలో శివాలయం టెంపుల్ కు వీడీసీ ఆధ్వర్యంలో దాతలు భరత్ కిషన్ లావణ్య సుమత శ్రీకాంత్ నంది విగ్రహ దాత, అదేవిధంగా శివాలయం దర్వాజా తోరణం దాత గొల్లపల్లి రెడ్డి లావణ్య మల్లేష్ దాత,విడిసి అధ్యక్షులు అటికెల పెద్ద మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ కేడి సుమన్, క్యాషియర్ ప్రభాకర్, కోఆప్షన్ మహేష్, విడిసి సభ్యులు జై రాజేశ్వర్, చాలా రాజయ్య,వి. లింగం రెడ్డి బీరయ్య, ఆర్. శ్రావణ్, ఎ.ప్రశాంత్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు చాలా పెద్ద ఎత్తున పాల్గొని యొక్క దైవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**ఎమ్మెల్యే కృషి ఫలితమే ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు**

**నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**



నాగిరెడ్డిపేట్,మే 28(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మంజూరైనట్లు నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం అదృష్టమని త్వరలోనే ఈ స్కూల్లో నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు రూ. 200 కోట్ల నిధులతో స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యను శక్తివంతమైన మార్గంలో తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్లో సుమారు 2000 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం



ఉంటుందని తెలిపారు. ఈ స్కూల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ తో పాటు పలు రకాల కార్యక్రమాలతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు మంజూరు చేసి నియోజకవర్గ ప్రజలకు,ఈప్రాంత విద్యార్థులకు అమూల్యమైన వరం అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నియోజకవర్గంలోని పెండింగ్ పనులపైనా ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక దృష్టి పెట్టారని,రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం భారీగా నిధులు తెప్పించిన ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్ దే అని తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు

# జూన్ 2న మంజూరీ పత్రాలు

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, మే 28 : యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీల్లోని సుమారు 85 వేల మంది లబ్ధిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్ధిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్ధిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్



మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్ధిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్ధిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్ధిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# చీకటైతే చాలు కరెంటు కష్టాలు

**అందుబాటులో లేని విద్యుత్ శాఖ అధికారులు.**

**ఇబ్బందులు ఎదురకొంటున్న గ్రామస్తులు.**



**రెంజల్, మే 29(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో చీకటైతే చాలు కరెంటు కష్టాలు మొదలవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చీకటైతే చాలు తమ గ్రామంలో కరెంటు గంటల తరబడి పోతుందని విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు అందుబాటులో లేకపోవడం గమనిగ్రహం అని అసలు గ్రామంలో కరెంట్ పోతే ఎవరికీ చెప్పుకోవాలో కూడా దిక్కుతోచని స్థితిలో గ్రామస్తులు ఉన్నారని పై అధికారులకు తమ గోడు విన్నవించిన ఎవరు స్పందించలేకపోవడం విడ్డురం అని ఇప్పటికైనా ఈ సమస్య కు తగిన పరిష్కారం చెయ్యాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ ఆర్ సి** జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు:

ఈనెల 29 నుండి జూన్ 02 వరకు చండీఘర్ లో జరిగే 43వ జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో ఎం.నిఖిల్ చంద్ర జక్రాన్ పల్లి సిహెచ్.అరవింద్ బడా భీంగల్ ఎల్.లక్ష్యేందర్ కుమార్ చౌట్ పల్లి, బి.చందు బోధన్ మరియు బాలికల విభాగంలో బి నిశిత వెస్లీ నగర్ తాండ డి.లిఖిత జైతాపూర్ ఎస్.సౌజన్య ఆర్మూర్ , ఎం.గంగోత్రి ధర్పల్లి లు రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. రాష్ట్ర జట్టుకు కోచ్ గా ఈ నరేష్ వ్యవహరిస్తున్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు



**నిజాంసాగర్ మే 28 ప్రజా జ్యోతి** గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలకు కుంటలు, చెరువులు, వాగులలో ప్రవాహం పెరిగిపోతుంది. దీంతో మహమ్మద్ నగర్ మండలంలోని సంగీతం రిజర్వాయర్ లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో పాటు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. మంగళవారం కురిసిన వర్షానికి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి 581 క్యూసెక్కుల వరదనీరు వస్తోందని ప్రాజెక్టు ఏఈఈ శివప్రసాద్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,405.00 అడుగులు(17.802 టీఎంసీ)లు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1,393.42 అడుగులు(5.806 టీఎంసీ)ల నీటి నిల్వ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వక్ఫ్ భూముల అమ్మకానికి కేంద్రం కుట్ర: ముస్లిం మహిళా నేతలు

**"వక్ఫ్ రక్షణలో మేము సైతం" అంటూ నిజామాబాద్‌లో ముస్లిం మహిళల భారీ నిరసన సభ**

**నిజామాబాద్, మే 28 (బుధవారం):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త వక్ఫ్ బిల్లుపై ముస్లిం మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ భూములను ప్రైవేటీకరణ దిశగా మార్చేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, బుధవారం రాత్రి నిజామాబాద్ బోధన్ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో భారీ నిరసన సభను నిర్వహించారు. ఈ సభకు ప్రొఫెసర్ ఖుద్సియా, జలీ సుల్తానా (వక్ఫ్ %ఒ% కాన్‌స్టిట్యూషన్ ప్రొటెక్షన్ కమిటీ కన్వీనర్), తెలంగాణ వక్ఫ్ బోర్డు సభ్యురాలు నాసిరా ఖానం ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ వక్ఫ్ చట్టాల్లో మార్పులు ముస్లింల రాజ్యాంగ హక్కులకు విఘాతం కలిగించేలా ఉన్నాయని, వక్ఫ్ భూములపై కలెక్టర్లకు అధికారం ఇవ్వడం వక్ఫ్ బోర్డు అధికారాన్ని కాలరాయడమేనని, కార్పొరేట్ కంపెనీలకు మార్గం వేసే ఈ విధానం సామూహిక ఆస్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని తీవ్రంగా విమర్శించారు. "వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవే. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ముస్లింలందరిపై ఉంది" అని స్పష్టం చేశారు. "కేంద్రం తెర వెనుక అజెండా అమలు చేస్తోంది. దీనిని తిప్పికొట్టేందుకు సమూహిక పోరాటమే మార్గం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుతో, జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.



"వక్ఫ్ రక్షణలో మేము సైతం" అంటూ పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. వక్తల ప్రసంగాలకు కరతాళ ధ్వనులతో మద్దతు తెలిపి, తమ ఆవేదనను వెల్లడించారు.

ఇది వక్ఫ్ భూములకు సంబంధించిన మతం, న్యాయం, రాజ్యాంగ పరిరక్షణకు మద్దతుగా ముస్లిం మహిళలు చేపట్టిన సమిష్టి విప్లవం అని వక్తలు పేర్కొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**

**రెంజల్, మే 28(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని సాటాపూర్ గ్రామంలో గల సామియా గార్డెన్ కళ్యాణ మండపంలో రెంజల్ గ్రామానికి చెందిన బొత్తడి సాయిలు కుమారుని వివాహ కార్యక్రమనికి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, హాజీఖాన్, సాయి రెడ్డి, నాగభూషన్ రెడ్డి, హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

**నిందితుడు పై పోక్సో కేసు నమోదు**

**భీమ్ గల్ మే 28 ప్రజాజ్యోతి** దేశంలో ఎన్నో కొత్త చట్టాలు వచ్చినా మహిళలపై చిన్నారుల పై అఘాయిత్యాలు ఆగడం లేదు .దుర్మార్గులు చిన్నా పెద్దా తేడాలేకుండా తమ కామదాహం తీర్చోవడానికి మహిళలను మానభంగాలు చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారు. మాయమాటలు చెప్పి మైనర్ బాలికను లోబ ర్చుకొని గర్భవతిని చేసిన సంఘటన తాజాగా బుధవారం భీమ్ గల్ పట్టణం లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భీమ్ గల్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక ఏడవతరగతి వరకు చదువుకొని ఇంటి దగ్గరే ఉంటూ జీవనోపాధి కోసం పట్టణం లో కాలి సీసాలు, స్క్రాప్ ఏరుకుంటూ వచ్చిన డబ్బుతో జీవనం కొనసాగిస్తోంది..బాలిక కొద్ది రోజుల క్రితం మండలం లోని బడా భీమ్ గల్ గ్రామంలో గల తన నానమ్మ ఇంటికి వెళ్ళింది. అక్కడ.గ్రామానికి చెందిన వ్యక్తితో పరిచయం ఏర్పడింది. దీనిని ఆసరాగా చేసుకున్న సదరు వ్యక్తి బాలికకు మాయమాటలు చెప్పి బలవంతంగా మానభంగం చేశాడు. మైనర్ బాలిక కు కడుపు నొప్పి రాగా కుటుంబీకులు ఆసుపత్రిలో చూపించగా వైద్యులు గర్భవతి గా నిర్ధారించారు. ఇట్టి విషయం పై స్థానిక పోలీసులకు పిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆర్మూర్ ఎసిపి ఆధ్వర్యంలో కేసు విచారణ చేపట్టారు.



## పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**

**రెంజల్, మే 28(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని బాగేపల్లి,కునేపల్లి గ్రామాలలో బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పాలన పట్ల ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండడానికి ఇల్లు లేని నిరుపేదలు సొంత ఇల్లు నిర్మించుకోవాలనే కలను సాహకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పారదర్శకంగా నిర్వర్తించాలని అధికారులకు ఆదేశించారు. ఇందులో భాగంగా ఎవరైనా డబ్బులు తీసుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై తప్పనిసరిగా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ఈ పథకం వర్తింపజేయాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. పార్టీలకతీతంగా కుల,మతాల, భేదం లేకుండా అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని వారికి ప్రభుత్వం మరొక అవకాశం కల్పించనుందని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలో ముగ్గు వేసుకోవాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నిధులు విడతలవారీగా మంజూరు కావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, ఎంపీడీవో వెంకటేశ్ జా దవ్ తాహసిల్దార్ శ్రావణ్ కుమార్,ఎంపీవో రఫీక్, మండల నాయకులు జావిదోద్దిన్, సురేందర్ గౌడ్,సాయిరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సాయిబాబా గౌడ్,ధనుంజయ్,నితిన్,మహేష్ గౌడ్, రవి, కార్తీక్ యాదవ్, కిరణ్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న మున్సిపల్ ఉద్యోగి

**పరామర్శించిన వినయ్ రెడ్డి**

**ఆర్మూర్ మే 28 ఆర్ సి (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,మారుతీ రెడ్డి, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్మూర్ మున్సిపల్ ఉద్యోగి మామిడిపల్లి నివాసి, నరేష్, ను పరామర్శించడం జరిగింది.కుటుంబ సభ్యుల కోరిక మేరకు,పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ బకాయిలు చెల్లిస్తే,ఈఎస్ఐ ద్వారా మెరుగైన చికిత్స అలాగే ఉచిత చికిత్స లభిస్తుందని తెలుపగా,వెంటనే మున్సిపల్ కమిషనర్,కు తెలియజేసిపెండింగ్ లో ఉన్న36లక్షల రూపాయల బకాయిలనుఈఎస్ఐ వారికి చెల్లింప చేయడం జరిగింది.సనత్ నగర్ ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి నిజామాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రి నుండి రికమెండ్ కూడా చేయించడం జరిగింది.సనత్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో దీనికి సంబంధించి మెరుగైన చికిత్స లేనిచో,యశోద ఆసుపత్రిలోనే ఉంచి ఈఎస్ఐ ద్వారా ఆసుపత్రి బిల్లులు చెల్లించే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది. అందుకు కుటుంబ సభ్యులు వినయ్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన ఉత్సవాలు



నాగిరెడ్డిపేట్, మే28 (ప్రజాజ్యోతి): ముదిరాజుల కులదైవమేనా పెద్దమ్మ తల్లికి తాండూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను బుధవారం నుంచి ఆరు రోజుల పాటు అంగరంగా వైభవంగా నిర్వహించుచున్నట్లు ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు అభిలాష్ శర్మ, అరుణ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గురువారం అమ్మవారి ఆలయంలో గణపతి పూజ, మాతృక పూజ, అఖండ దీప స్థాపన, దేవత స్థాపన, అగ్నిస్థాపన, గణపతి హోవనము, అవాహిత దేవత ఆహ్వానం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రధాన విధులకుండా అమ్మవారి మూలవిరాట్ ను మంగళ వాయిద్యాలు, డప్పు చెప్పుల మధ్య ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద్ వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, అమ్మవారి భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది?

### మండల బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

రామారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ పార్టీ రామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేలా శ్రీనివాస్ తో కలిసి మాట్లాడడం జరిగింది రామారెడ్డి మండలంలో 17 వేల ఎకరాలలో వరి సాగు చేయడం జరుగుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రామారెడ్డి మండలానికి 200 బ్యాగులను జిలుగు విత్తనాలను ఇవ్వడం జరిగింది. 200 బ్యాగులు 500 ఎకరాలకు కూడా సరిపోవడం జరగదు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము 30 కిలోల బ్యాగును 840 కి ఇస్తే రైతుల ప్రభుత్వము ఇందిరమ్మ ప్రభుత్వము అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వము 30 కిలోల జిలుగు బ్యాగును 2137.50 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది అంటే గత ప్రభుత్వాని కంటే రెండు రేట్లు పెంచి రైతుల నడ్డి విరిచడం జరుగుతుంది ఇప్పటివరకు వరి ధాన్యానికి బోనస్ కూడా చెల్లించడం జరగలేదు మా రామారెడ్డి మండల కేంద్రంలో సుమారు బోనస్ రూపంలో రావలసిన డబ్బు ఒక కోటి 50 లక్షల వరకు రైతులకు జమ చేయవలసిన రూపాలను ఇంతవరకు జమ చేయడం జరగలేదు పూర్తిగా రుణ మాఫీ కూడా చేయడం జరగలేదు. సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.



## 3నెలల బియ్యం ఒక్కసారి పంపిణి

### తహసీల్దార్ దశరథ్

ప్రజా జోతి జుక్కల్ ప్రతినిది మే 28 రేషన్ దుకాణాల్లో ప్రతి నెల అందించే బియ్యాన్ని మూడు నెలల వచ్చే బియ్యంనీ జూన్ నెలలో పంపిణి చేస్తారని తహసీల్దార్ దశరథ్ అన్నారు. పెద్ద కోడపగల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దశరథ్ మాట్లాడుతూ.. మూడు నెలల ఉచిత బియ్యం (జూన్ జూలై ఆగస్టు) పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రేషన్ డీలర్లకు రేషన్ షాపులలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పట్టకుంటే చుట్టుపక్కల ఇండ్లలో కానీ, ప్రభుత్వ గోదాంలలో బియ్యాన్ని నిల్వ చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి ఫిర్యాదులు అందిన శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి తరలి రావాలి

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి,మే 28 (ప్రజా జ్యోతి) కామారెడ్డి నియోజక వర్గంలోని రామారెడ్డి తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేడు జరిగే నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు లోని కింగ్స్ కన్వెన్షన్ కు తరలిరావాలని బుధవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్త తమ కష్టసుఖాలను పంచుకొనడానికి తరలిరావాలని పత్రికాముఖంగా తెలిపారు.



## శ్రీ గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 28 బిబిపేట్ మండలంలోని యాడవరం గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ,8.00 గంటల నుండి వేద స్వస్తి గురువందనం గోపూజ గణపతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్య ప్రాశసం ఋత్విగ్వారనం దీక్షాధారణ షోడశ స్తంభ పూజ ద్వారా పూజ అఖండ దీప స్థాపన అంకురార్పణ వాస్తు మండపరాధన యోగిని గణపతి హోమము వేద పండితులతో జరిపించారు అనంతరం తీర్థ ప్రసాదములు పంచారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పాలకవర్గం సభ్యులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పపిరెడ్డి

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 28 పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిది అని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పపిరెడ్డి అన్నారు. పిట్లం మండలములోని ఆల్లాపూర్ కు చెందిన జక్కపూర్ రాంబాయి, గ్గని హన్మండ్లుకు మంజూరు అయిన ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాపిరెడ్డి మాట్లాడుతూ... పేద వారు అనారోగ్యంతో ఆసుపత్రి పాలై లక్షల రూపాయలు వైద్యానికి ఖర్చు చేసుకున్నారని తెలిపారు. ఆనంతరం సాయిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావుకు చొరవతో గ్రామని అభివృధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాలేష్, విఠల్, హన్మండ్లు, గంగారాం, కిస్టయ్య, అంబయ్య, శంకర్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్

ప్రజా జోతి బీర్కూర్ మే 28. బీర్కూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్ లత కుమారి. ఈ సందర్భంగా తహసీల్దార్ లత కుమారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాను సారం మూడు నెలల ఉచిత బియ్యం (జూన్ జూలై ఆగస్టు) పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, డీలర్లు పుల్లెని విట్టల్, రాజులు, రాజశేఖర్, శివకుమార్, శివరాజు, నారాయణ, పోశెట్టి, సుధీర్, కవిత పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు

ఎల్లారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం, అజామాబాద్ గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు ఇవ్వాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఎల్లారెడ్డి మండలంలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఇల్లు లేని నీరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడమే తమ ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో పేదలకు సొంతింటి కల నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం సంతోషమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.